నేరస్థులను కాపాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి

పోలీసులకు జీతాలు ఇస్తుంది ప్రభుత్వమా? ఎమ్మెల్యేనా?- అఖిలపక్ష నేతలు ఫైర్

విశాలాంధ్ర-కావలి : నియోజకవర్గంలో హత్యలు, దాడులు, దౌర్జన్యాలు ఎక్కువైపోయాయని వీటికి పాల్పడుతున్న వారందరూ కూడా వైసీపీ పార్టీకి చెందిన నాయకులే అని వీరిని మందలించాల్సిన ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, వారిని కాపాడే పనిలో ఉంటే.. పోలీసులు మాత్రం ఎమ్మెల్యే చెప్పిందే శిరోధార్యం అంటూ పనిచేస్తున్నారని వీరికి జీతాలు ప్రభుత్వం ఇస్తుందా? లేక ఎమ్మెల్యే ఇస్తున్నారా? అని అఖిలపక్ష నేతలు కొప్పర్తి నాగరాజు (సిపిఐ), బలిజేపల్లి వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు, చింతాల వెంకట్రావు (కాంగ్రెస్), పసుపులేటి పెంచలయ్య (సిపిఎం), కరవది భాస్కర్ (న్యూ డెమోక్రసీ), పొబ్బా సాయి విటల్ (జనసేన) తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కావలి నియోజకవర్గంలో వైసీపీ నాయకుల ఆగడాలు ఎక్కువైపోయాయని, వీరిని ఆదిలోనే నిరోధించాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించబట్టే ముసునూరు ఆటోనగర్‌లో జరిగిన సూరిశెట్టి సురేష్ హత్యకు కారణమైనదని తెలిపారు. గతంలో ముసునూరుకు చెందిన కరుణాకర్ ను, ఉలవపాళ్ల పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గోచిపాతల

2లో

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 25, డిసెంబరు 2023 4 పేజీలు

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే-మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యార్థి జీవితంలో చదువు, క్రీడలు రెండు కళ్ళలా సమానమైన పాత్ర పోషిస్తాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి అన్నారు. ఆదివారం తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలోని శస్త్ర ఫార్మాశీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర అవగాహనా కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు. తొలుత 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన బైజ్యూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను మంత్రి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్యాబ్ తీసుకున్న విద్యార్థిని ప్రభుత్వానికి కృతజ్ఞతా పూర్వకంగా ఆంగ్లంలో చేసిన ప్రసంగం విద్యార్థినీవిద్యార్థులకుఎంతో స్ఫూర్తిదాయకంగాఉందని మంత్రి కొనియాడారు. అనంతరం వరిగొండ గ్రామానికి మంజూరైన 971 కుటుంబాలకు చెందిన నూతన ఆరోగ్యశ్రీ కార్డులనుఅందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో చదువు, క్రీడలు రెండు కళ్ళలాంటి వని, అందుకనే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్టుగానే, విద్యార్థుల్లో దాగున్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్నితీర్చిదిద్దాలనేముఖ్యమంత్రి ఆశయంతో గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వివిధ విభాగాల్లో

2లో

అన్నం పెట్టండి మహాప్రభో...!

బిసి హాస్టల్‌లో విద్యార్థుల దయనీయ పరిస్థితి
నోరు ఎత్తితే పేరు తొలగిస్తాం
బయోమెట్రిక్ లేకపోవడంతో ఇష్టా రాజ్యం
ఇదీ రామాయపట్నం హాస్టల్ దుస్థితి

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని రామాయపట్నంలో బీసీ సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న రామాయపట్నం బాలుర వసతి గృహంలో సిబ్బంది ప్రవర్తన వసతి గృహంలోని బీసీ విద్యార్థులకు శాపంగా మారింది.వసతి సముదాయంలో ఉన్న హాజరు పట్టిలో సుమారు 80 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకొని కనీసం 20 మందికి కూడా సరిగా భోజనం అందించే స్థితి లో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగా అక్కడ ఉన్న వసతి గృహ పర్యవేక్షణ అధికారికి అదనపు బాధ్యతలు గా ఈ వసతి గృహం ఉండటంతో ఈ వసతి గృహాన్ని అక్కడ ఉండే వంట మనిషి, కాపలా దారుడు చూసుకుంటున్నారు.దీనితో వారి ప్రవర్తన విద్యార్థుల పట్ల అమానుషంగా మారింది.నాణ్యత లేని చాలి చాలని ఆహారంతో అర్ధ ఆకలి తో విద్యార్థులు నెట్టుకొస్తున్నారు. ఇందులో ఒక రోజు ఆకలితో ఉన్న 6వతరగతి విద్యార్థి. మేము ఉండేది పన్నెండు మందే కదా కడుపు నిండా పెట్టొచ్చు కదా అని అడిగాడు. అంతే ఆ విద్యార్థిని తన్ని విచక్షణా రహితంగా బయటకి నెట్టి వేశారు. పసిబిడ్డ పై వయసుకు మించిన నిందలు మోపి వసతి సముదాయంలోకి వస్తే ఒప్పుకొం అంటూ హుకుం జారీ చేశారు. ఆకలిగా ఉంది అంటే మేము పెట్టం అని నిర్దాక్షిణ్యంగా బయటకి నెట్టేశారు. ఆ బాలుడితో పలికినా అతనిని లోపలకు తెచ్చిన ఎవరైనా ఇక్కడ విషయాలు బయటకి చెప్పినా మీకు అదేగతి పడుతుంది అని అక్కడ ఉన్న కాపాల దారుడు బహిరంగంగా బెదిరిస్తున్నాడు. దీంతో విద్యార్థులు తప్పని సరి పరిస్థితిల లో బయటకి చెప్పలేక పోతున్నాం అంటూ పాత్రికేయుల ముందు కన్నీటి పర్యంతమయ్యారు.అక్కడి పరిస్థితి చూస్తే మానవత్వం ఉన్న ఎవరైనా హృదయాలు ద్రవించక తప్పదు.ఇంత జరుగుతున్నా అధికారులు నోరు మెదపడం లేదు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలు విద్యార్థులకు అందవలిసి ఉంది. వారి కడుపులు కొట్టి సొమ్ము చేసుకునే వారిపై చర్యలు తీసుకుంటారా

2లో

విజయం మనదే : కోటం రెడ్డిశ్రీనివాసులు ధీమా

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరం, 10 డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు10వ డివిజన్ ఇంచార్జి కాకర్ల తిరుమల నాయుడు అధ్యక్షతన టిడిపి నాయకులు, డివిజన్ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ పాల్గొన్నారు. ఈసందర్భంగా కోటం రెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమైంది. సిట్టింగ్ ఎమ్మెల్యే లను పక్కన పెట్టినా, పక్క నియోజక వర్గాలకు మార్చినా టిడిపి గెలుపును జగన్ ఆపలేరు. దొంగ ఓట్లు,డబుల్ ఓట్లు, వాలంటీర్లు, ధన ప్రలోభాలతో ఎన్నికల ను దాట వచ్చని జగన్ కలలు కంటున్నారు. తెలంగాణా ఎన్నికల్లో బీఆర్ఎస్ దుస్థితి వైసీపీకి పట్టనుంది. వైసీపీ పాలనలో నెల్లూరు నగరం అనాథగా మారింది. అనిల్ రెండున్నరేళ్లు మంత్రిగా ఉన్నా నెల్లూరు నగరం అభివృద్ధికి నోచుకోలేదు. టిడిపి ప్రభుత్వ హయాంలో, నారాయణ నేతృత్వంలో నెల్లూరు నగరం రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలిచేది. నేటి వైసీపీ పాలనలో గంజాయి, హత్యలు, దాడులకు కేంద్ర బిందువు గా మారింది. దశాబ్దాల పాటు పట్టే అభివృద్ధి ని 5 ఏళ్లలో చేసి చూపిన ఘనత నారాయణ ది. ఆయన చేసిన అభివృద్ధి తాలూకు 10 శాతం పెండింగ్ పనులను 4.5 ఏళ్లుగా పూర్తి చేయలేక చతికిల పడిన చరిత్ర వైసీపీ పాలకులది. నాలుగేళ్లుగా నెల్లూరు నగర అభివృద్ధి కుంటుపడింది. ఆగిపోయిన అభివృద్ధి గాడిన పడాలంటే నారాయణ తిరిగి రావాలని నగర ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అని అన్నారు తాళ్ళపాక అనురాధమాట్లాడుతూ నెల్లూరు నగర అభివృద్ధి ని పరుగులు తీయించిన నాయకుడు పొంగూరు నారాయణ. రానున్న ఎన్నికల్లో ఆయన ను భారీ ఆధిక్యత తో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. 5 వేల కోట్ల తో నెల్లూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత నారాయణది. చిన్నపాటి మరమ్మతుల కోసం పడిగాపులు గాసే దుస్థితి నేటి పాలకులది. నెల్లూరు నగరంకు నారాయణ చేసిన మేలు ను ప్రజలు మరువలేదు. ఏ వీధి కెళ్ళినా, ఏ గడప తొక్కినా

2లో

ఉదయగిరి వైసీపీలో భగ్గుమన్న వర్గ విభేదాలు.!

విశాలాంధ్ర-ఉదయగిరి : ఉదయగిరి నియోజకవర్గ కేంద్రం అయిన ఉదయగిరి లో చిన్న కార్యకర్త కూడా రాజకీయాలను శశించగలడు. అంతటి రాజకీయ చైతన్యం, అవగాహన కలిగి ఉండటమే అందులో విశేషం. ఉదయగిరి నియోజకవర్గంలో తాజాగా మారిపోయిన రాజకీయాలను క్రమబద్ధీకరించేందుకు నాయకులను కార్యకర్తలను ఒక తాటిపై నిలిపి పార్టీని ముందుకు నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉదయగిరి నియోజక వర్గానికి సమన్వయకర్తను నియమించారు. నూతన సమన్వయకర్త రాజకీయ అవగాహన లేకపోవడం, నియోజకవర్గం పై పూర్తిస్థాయిలో పరిచయాలు పట్టు కలిగి ఉండకపోవడంతో గతంలో మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి చుట్టూ ఉన్నవారే నేడు సమన్వయకర్త పంచకు చేరారు. పార్టీ రాజకీయాలకు అభివృద్ధికి కీలక భూమిక పోషించే కన్వీనర్ పదవులుఇవ్వడం జరిగింది. కన్వీనర్ పదవుల పందేరం జరుగుతున్న నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి మండలం పై అందరి దృష్టి పడిఉంది. అనేకమంది పార్టీ కోసం సొంత డబ్బులు ఖర్చు పెట్టుకున్న వారు, ప్రభుత్వ బిల్లులపై కానీ ప్రభుత్వ పథకాలపై కానీ ఆధారపడకుండా ప్రతి ప్రభుత్వ కార్యాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేసేవారు కన్వీనర్ పదవి ఇస్తారేమో అని ఎదురు చూశారు. ఇటు మండల ప్రజల ఊహాలు తారుమారు చేస్తూ, పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించకుండా రిటైర్ మండల విద్యాధికారి, మాజీ సర్పంచ్ గానుగ పంటపల్లి సీఎం ఓబులరెడ్డికి ఉదయగిరి మండల కన్వీనర్ బాధ్యతలు అప్పగిం చారు. కన్వీనర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడు వర్గాలుగా ఉన్న వైసిపి కార్యవర్గం, నాయ కత్వం 30 చీలికలుగా మారిపోయింది. ఎంత సేపటికి గానుగ పంటపల్లి పంచాయతీకి కన్వీనర్ గా వివరిస్తున్నారు తప్ప ఉదయగిరి మండల కన్వీనర్ ని అన్న స్పృహ ఓబుల్ రెడ్డికి లేదు అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్టీకి సంబంధించిన ఒక మీటింగ్ సమాచారం కానీ, పార్టీలో ఉన్న ప్రముఖుల రాక పోకలు కానీ, మీడియాని సమన్వయం చేసుకొని పార్టీ కార్యక్రమాలు ప్రజలకు తీసుకెళ్ళడం కానీ ఈయనకు చేతకాకపోగా నువ్వు వస్తే ఎంత రాక పోతే ఎంత నీ ఒక్కడి వల్లే పార్టీ బాగుపడుతుందా నీ ఒక్క ఓటుతో మేము గెలుస్తామా అంటూ రచ్చబం చర్చ మంచిది కాదన్నారు.రాజకీయ భవిష్యత్తుపై అది . ష్టానమే ఆశలు వదులుకున్న నేటి తరుణంలో అర్హత లేని వ్యక్తులైన ఇలాంటి వాళ్లకు కన్వీనర్ నారాయణ కు, టీడీపీకి నీరాజనాలు పలుకుతున్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రావ్, నాయకులు విజయ్ కుమార్, గురు ప్రసాద్, దోర్నాల హరిబాబు, శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నం పెట్టండి మహాప్రభో...!

(మొదటి పేజీ తరువాయి)

లేక వచ్చినవి పంచుకుంటారా వేచి చూడాలి. ఈ విషయమై ఈ శాఖకు చెందిన అధికారిణిని అడగగా ఇప్పుడు సెలవలు ఉన్నాయి. కావున పనిదినాలలో వచ్చి విచారిస్తాం. తప్పు నిర్ధారణ అయితే చర్యలు తీసుకుంటామని విశాలాంధ్రకు తెలిపారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే-మంత్రి కాకాణ

(మొదటి పేజీ తరువాయి)

క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు.15 సంవత్సరాల ప్రతి ఒక్కరూ ఈ క్రీడల్లో పాల్గొన వచ్చునన్నారు. యువత కు మంచి అవకాశమని, జట్టుగా ఆడాలనే క్రీడా స్ఫూర్తి తర్వాతి జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ధీటుగాఎదుర్కోవడానికిఉపయోగపడుతుందన్నారు. సమాజంలో మార్పు రావడం కోసం ఇటువంటి క్రీడలు ఎంతో ఉపయోగకరమన్నారు. గ్రామ సచివాలయం స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు5 రకాల ఆటలపోటీలు నిర్వహిస్తామని, నియోజకవర్గ,జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నగదు బహుమతులు కూడాఅందజేస్తున్నామన్నారు.పిల్లలలో క్రీడాస్ఫూర్తిని నింపి,మెరుగైన క్రీడా సమాజం నిర్మాణానికి పునాదిగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు ఆర్డీవో మలోల మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా,ఆనందంగా ఉండటానికివారి ఫిట్నెస్సుపెంపొందించుకునేందుకు రూపొందించిన కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర యన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే క్రీడల పండుగలో గ్రామాల్లో ఉండే ప్రతిభ బయటపడేందుకు మంచి అవకాశమన్నారు.సర్వేపల్లి నియోజకవర్గ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ ప్రత్యేకఅధికారి,డిపిఓ సుప్రజమాట్లాడుతూ టెక్నాలజీ రావడంతో ప్రతి ఒక్కరూ ప్రకృతితో అనుబంధం కోల్పోయారన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా లభించిన స్ఫూర్తితో యువత కు క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 1790 టీములునమోదుచేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ ప్రత్యూష, వివిధ శాఖల అధికారులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీలో భగ్గుమన్న వర్గ విభేదాలు..!

(మొదటి పేజీ తరువాయి)

పదవులు కట్టబెట్టి పదవులు అప్పగిస్తే 2024 లో ఉదయగిరి రాజకీయం ఎటు అన్న ప్రశ్న అటు వైసీపీ అభిమానుల్లో కార్యకర్తల్లో ఓటరులో కూడా తలెత్తుతుంది. దిద్దుకునే సమయం కూడా లేకపోవడం అత్యంత బాధాకరమని మిగిలి ఉన్న ఈ నెల 15 రోజుల సమయంలో నైనా సమర్థుడికి బాధ్యతలు అప్పగిస్తే కొంతలో కొంత మెరుగవుతుందని వైసీపీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

ఎస్ఎఫ్ఐ రాష్ట్రమహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఈనెల 27 నుండి మూడు రోజులపాటు కాకినాడలో జరగనున్న రాష్ట్ర ఎస్ఎఫ్ఐ మహాసభలకు విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని ఆత్మకూరు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతలు పిలుపునిచ్చారు.సిపిఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమా వేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చక్రి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మహా సభలో నిర్ణయాలు ఉంటాయని ఈ సభకు ఆత్మకూరు ప్రాంతంలోని విద్యార్థులు భారీగా హాజరు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చక్రితోపాటు ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ బాషా , సహాయ కార్యదర్శి కార్తీక్, ఉపాధ్యక్షుడు నాని తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : ముసునూరు లో శుక్రవారం జరిగిన కత్తి దాడి ఘటనతో నెల్లూరు నారాయణ హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న బాధితులను కావలి తెలుగుదేశం నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం రాత్రి పరామర్శించారు. డాక్టర్లను అడిగి బాదితుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారు చికిత్స పొందుతున్న గదులకు వెళ్లి పరామర్శించి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం, వసతులు కల్పించాలని డాక్టర్లను, హాస్పిటల్ మానేజ్మెంట్ ను కోరారు. బాధితుల బంధువులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ

రాష్ట్ర కార్యదర్శులు పమిడి రవికుమార్ చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం : క్రిస్టియన్ సోదర, సోదరీమణులు అందరికీ శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్ట మస్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఈ క్రిస్మస్ పండగ నుండి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ఏసుప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, యేసు క్రీస్తు సూచించిన బోధనలు అనుసరిస్తూ ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని మాధవరావుఆకాంక్షించారు.

క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శ్రీకాంత్

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : : కందుకూరు, చిత్తూరు,ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. క్రిస్మస్ పండు గను క్రిస్టియన్ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ క్రిస్టియన్ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుప్రభు నడిచిన మార్గం ప్రేమ శాంతి సహనం ఇలాంటి గుణాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ఆయన చూపించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని, ఏసుప్రభు చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని శ్రీకాంత్ ఆకాంక్షించారు.

నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులకు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, సమస్త జీవులపై కరుణ కలిగిన యేసు ప్రభువు జీవనశైలిని, బోధనలను పాటించడమే క్రిస్మస్ పండుగకు అసలైన అర్థమన్నారు. శాంతియుత జీవనం, శత్రువునైనా క్షమించే గుణం అందరికి అవసరమని అన్నారు. మానవాళికి జీసస్ తమ జీవితం ద్వారా ఇచ్చిన మహోన్నత సందేశాలను పాటించాలని అన్నారు. క్రీస్తు బోధనలు ఎప్పటికప్పుడు మనుషులందరిని సన్మార్గంలో నడిపిస్తాయని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కొవ్వొత్తులతో ప్రదర్శన

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం అత్తింటి వారి పాలెం గ్రామం లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి క్రిస్మస్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడి పాఠశాల లబ్ధిదారులైన పిల్లలతో జగన్ మామ అంగన్వాడి అమ్మల న్యాయమైన సమస్యలను పరిష్కరించండి అని నినదీస్తూ కొవ్వొత్తులను వెలిగించి పట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు వలేటివారిపాలెం మండల నాయకులు కే. రాధ మాట్లాడుతూ 13 రోజుల నుండి అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధికంగా సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. అంగన్వాడి పాఠశాలలు మూతపడటంతో మాకు గుడ్డు లేదు, భోజనం లేదు, ఆటపాటలు లేవని పిల్లలు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. జగన్ మామ మా అంగన్వాడీ అమ్మల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అత్తింటి వారిపాలెం, బడేవారిపాలెం గ్రామాల అంగన్వాడి లు బి మనోహరి, పి.రమాదేవి,పి. భారతి, ప్రసన్న, బి వరలక్ష్మి ఎల్ సుజాత శ్రీలక్ష్మి, అంగన్వాడి పాఠశాల లబ్ధిదారులైన పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

43వ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండలంలోని రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ జి.మురళి,ప్రకాశం జిల్లా కే.జీవన్ కుమార్ అధ్యక్షతన అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం నిర్వహించారు.ఈ క్రీడలు 30 ఏళ్లు పైబడిన మహిళా పురుషులకు మరియు 100 సంవత్సరాల వరకు గల క్రీడాకారులకు వివిధ కేటగిరీల్లో పోటీలు ఈ నెల 24, 25 తేదీల్లో రామాయపట్నం చర్చి గ్రౌండ్ లో జరుగుచున్న యని తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు :ఇన్చార్జి ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రేమ,కరుణ,సేవలతో కూడిన శాంతియుత జీవన మార్గాన్ని ప్రపంచానికి అందించిన ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు. ఏసు చూపించిన నిస్వార్థ సేవా మార్గంలో నడిచిన నాడు ప్రతి రోజూ ఒక క్రిస్మస్ వేడుకే అవుతుంది. ప్రజలందరిపట్ల కరుణ, ప్రేమతో మెలుగుదాం.క్రిస్మస్ వేడుకను ప్రజలంతా కలసికట్టుగా జరుపుకోవాలనన్నానరు.ఆకాంక్షిస్తున్నాను.

నేరస్థులను కాపాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తేజ, పైడి హర్షపై దాడులు చేసింది వైసీపీ పార్టీకి చెందిన వారే అని అన్నారు. నేడు సూరిశెట్టి సురేష్ హత్య కేసులో కూడా పాలుపంచుకుంది పుల్లా సుబ్బారెడ్డి, చలంచర్ల విజయకుమార్ వైసీపీ పార్టీకి చెందిన వారేనని అన్నారు. ఇలా దాడులు జరుగుతూ ఉంటే ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి మా పార్టీకి సంబంధం లేదంటూ చేతులు దులుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సూరిశెట్టి సురేష్, సుబ్బారెడ్డిల ఇంటి విషయం గొడవ కూడా ఎమ్మెల్యే ప్రతాపరెడ్డికి పోలీసులకు ముందుగానే తెలుసన్నారు. పోలీసులు ముందుగానే వీరిని మందలించి ఉంటే ఈ హత్య జరిగేది కాదన్నారు. పోలీసులు ప్రైవేట్ పంచాయతీలు చేస్తూ డబ్బులు వసూలు చేసుకుంటున్నారని తెలిపారు. నేరాన్ని ప్రోత్సహించటం కూడా చట్టరీత్యా నేరమని ఈ హత్య కేసులో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, పోలీసులు కూడా నేరస్తులన్నారు. పోలీసులు ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ బాధితులకు న్యాయం చేయకపోగా వచ్చిన వారి దగ్గరే లంచాలు తీసుకుంటుంటే న్యాయం చేసేది ఎవరన్నారు. మీరు ప్రభుత్వం దగ్గర కాకుండా ఎమ్మెల్యే దగ్గర జీతాలు తీసుకుంటే మీరు ఏమి చేసినా ప్రశ్నించమని తెలిపారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పోరాడుతున్న అఖిలపక్ష నేతలను కూడా ఎమ్మెల్యే బెదిరించటం, పోలీసులు బెదిరించటం సరికాదన్నారు. మీరు మమ్మల్ని బెదిరించినా, వాస్తవాలు కావలి పట్టణ ప్రజలకు తెలుసు అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని ప్రజలు ఓడించటం ఖాయమన్నారు. గతంలో కూడా మన్నంగదిన్నె గ్రామానికి చెందిన కాపు నాయకుడు జింకల మాలకొండయ్యని చంపింది కూడా చలంచర్ల విజయ్ కి చెందిన బంధువులే అన్నారు. ఈ కుటుంబానికి నేర చరిత్ర ఉందన్నారు. ఇంత దారుణానికి వడిగట్టిన వీరిపై కఠిన చర్యలు తీసుకుని సూరిశెట్టి సురేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.

పార్టీ బలోపేతం కోసం బాధ్యతగా పనిచేస్తా

విశాలాంధ్ర -మర్రిపాడు :వైస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన విభాగ మండల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి శనివారం ఉత్తర్వులు వెలువడిన సంగతి తెలిసిందే. యువజన విభాగం అధ్యక్షులలో మర్రిపాడు మండల వైసీపీ యువ నాయకులు చంద్రా నారాయణ స్వామిని నియమించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ని చంద్రా నారాయణ స్వామి కలిసి నాపై నమ్మకం తో అవకాశం కల్పించి కృషి చేసినందుకు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే మండలం నుండి సహకరించిన ఎంపీపీ గంగవరపు లక్ష్మి శ్రీనువాసులు నాయుడు, జేసీఎస్ కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ బొర్రా సుబ్బి రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గెలుపు మరియు మండలం లో పార్టీ బలోపేతం కోసం బాధ్యతగా, కష్టపడి పనిచేస్తానని చెప్పారు.సోషల్ మీడియా ద్వారా మరియు ఫోన్ కాల్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ముఖ్యం గా నాతో వెన్ను దన్ను గా వెన్నంటి ఉండి అన్నీ విషయాల్లో నాకు సహకరించి తోడుగా ఉన్న మా గ్రామ నాయకులకు, పార్టీ కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.

ఆలయ నిర్మాణానికి భారీ విరాళం అందించిన ముల్లంగి శ్రీను

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండలంలోని యర్రంరెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి మండలంలోని తోటల చెరువు పల్లి గ్రామానికి చెందిన ముల్లంగి కనకమ్మ (లేట్)పెద్ద కుమారుడు యువ రాజకీయ నాయకుడు ముల్లంగి శ్రీను రూ. 50 వేలు ఆలయ నిర్మాణ నిర్వాహకులైన మాచర్ల బ్రహ్మయ్య ,బాల కేశవులకు ఆదివారం తన స్వగృహంలో అందించారు. ఈ కార్యక్రమంలో తోటల చెరువుపల్లి సర్పంచ్ పేర్నంపాటిపెద్ద మౌలాలి, జానీ (రవికుమార్) పలురు గ్రామస్తులు పాల్గొన్నారు. దాత ముల్లంగి శ్రీను ను ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు అభినందించారు.

ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ...

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల పరిధిలోని ఏపిలగుంట వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు రసం రామ కృష్ణారెడ్డి తల్లి రసం ఓబులమ్మ అనారోగ్య కారణాలతో ఆదివారం మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు.రసం ఓబులమ్మ పార్థీవ దేహానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.ఎమ్మెల్యే విక్రమ్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన యువజన విభాగం అధ్యక్షులు చంద్రా..సహకరించిన మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే మహీధర్ రెడ్డికి చంద్రమౌళి ధన్యవాదాలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జనరల్ సెక్రెటరీగా నియమితులైన వలేటివారి పాలెం మండలం బడేవారి పాలెం గ్రామానికి చెందిన నలమోతు చంద్రమౌళి తన నియామకానికి సహకరించిన కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డిని కలసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వలేటివారిపాలెం మండలం వైయస్సార్ సీపీ నాయకులు ఇంటూరి హరిబాబు. గోవిందయ్య, బాబురావు తదితరులు ఉన్నారు.

వేడుకగా కార్పొరేషన్ లో సెమీ క్రిస్మస్ పండుగ సంబరాలు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను శనివారం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ వేడుకలలో మేయర్ స్రవంతి, కమిషనర్ వికాస్ మర్మత్‌లు హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో దేదీప్యమైన విద్యుత్ కాంతుల నడుమ క్రిస్మస్ ట్రీ, క్రీస్తు జననం కళాఖం డాలను ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా క్రీస్తు జననానికి సంబంధించిన ముఖ్య ఘట్టాలను వివరిస్తూ సంగీత వాయిద్యాల నడుమ క్రీస్తు గానాన్ని కార్యాలయ సిబ్బంది ఆలపించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆనందోత్సాహాల నడుమ భారీ కేక్ కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. నగరపాలక సంస్థ సిబ్బందికి, నగర ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలను మేయర్, కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు మొబీన, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, ఉద్యాన శాఖాధికారి ప్రదీప్ కుమార్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంక్ అభివృద్ధికి అప్రైజర్లు కృషి చేయాలి

-సమీక్షా సమావేశంలో రీజియన్ ఏజీఎం నాగరాజు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : గోల్డ్ అప్రైజర్లందరూ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేసే విధంగా విధులు నిర్వహించాలని, కెనరా బ్యాంక్ రీజియన్ ఏజీఎం అదారి నాగరాజు సూచించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రోటరీ క్లబ్ లో ఆదివారం కెనరా బ్యాంక్ జిల్లాస్థాయి అప్రైజర్ల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగరాజు మాట్లాడుతూ అప్రైజర్లందరూ నీతి నిజాయితీలతో నిర్వహించాలని కోరారు. బ్యాంక్ అభివృద్ధి బాటలో తీసుకువెళ్లేందుకు అప్రైజర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాష్ట్ర నాయకులు ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ అప్రైజర్ల విధులు బ్యాంక్ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. బాధ్యతగా అప్రైజర్లు అందరూ పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన అప్రైజర్లకు సన్మానం నిర్వహించారు. ఈ

కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈదరవాడ శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్కే. మస్తాన్ వలి, సహాయ కార్యదర్శి సాదా అనిల్, జీ.చంద్రశేఖర్, ఆల్ బ్యాంక్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ పద్మ, నెల్లూరు జిల్లా అప్రైజర్స్ పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలి

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర -ఓలేటివారిపాలెం :కుల మత బేధం లేకుండా ప్రపంచంలోని ప్రజలందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, ఏసుక్రీస్తు చల్లని దీవెనలతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తోటివారిపట్ల ప్రేమ, దయాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు చెప్పిన మాటలు గుర్తుంచుకొని, ఆయన బోధనలు పాటిస్తూ కలిసిమెలిసి జీవించాలని తెలిపారు. ఒకరి కష్టాలను మరొకరు పంచుకున్నప్పుడే సమ సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రజలు శాంతియుత జీవనం గడపాలన్నారు. పాపులను రక్షించుటకు, వారిని సన్మార్గంలో నడిపించేందుకు ఏసుప్రభువు తన రక్తాన్ని చిందించారన్నారు. శాంతి, సహనం, మంచి ఆలోచనలు మానవులను సన్మార్గంలో నడిపిస్తాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని ఇంటూరి రాజేష్ ఆకాంక్షించారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి



విశాలాంధ్ర కందుకూరు రూరల్ : క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా కందుకూరు నియోజకవర్గ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు ప్రభువు చూపిన మార్గం శాంతి, సహనం, ప్రేమ మార్గాలలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో క్రిస్టమస్ పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

రేపు సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఈ నెల 26న సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలో అన్ని శాఖల్లో సీపీఐ జెండాలు ఎగురవేయాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బి. సురేష్ బాబు, సహాయ కార్యదర్శి పి.బాలకోటయ్య ఏఐటీయుసి కార్యదర్శి వై.ఆనందమోహన్ కోరారు. 1925లో ఆవిర్భవించిన పార్టీ ఎన్నో పోరాటాలు సాగించి ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. పేదల పక్షాన నిలిచి పోరాటాలు సాగించిన ఘన చరిత్ర కలిగిన సిపిఐ 99 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నదని వారు తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించడంతో పాటు జమీందారీ, జాగీర్ధారి విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్మించి విజయం సాధించిందని వారు అన్నారు. మంగళవారం జరిగే ఆవిర్భావ దినోత్సవంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా హనుమత్ వ్రత మహోత్సవం

విశాలాంధ్ర-ఆత్మకూరు : లోక కళ్యాణార్థం విశ్వశాంతి కోసం నిర్వహించే హనుమత్ వ్రత మహోత్సవాన్ని ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరులోని పంట వీధి రామాలయం నుండి హనుమాన్ దీక్షా స్వాములు పవన ముడి ధారలతో, పండరి భజనలతో మహిళలు అఖండ జ్యోతులతో ఆత్మకూరు పురవీధుల మీదుగా పాదయాత్ర చేస్తూ అభయాంజనేయస్వామి దేవస్థానం వరకు చెరుకున్నారు.

బంగారుభవితకు, మానసిక పరిపక్వతకు క్రీడలు అవసరం : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు : యువతకు బంగారుభవితకు, మానసిక పరిపక్వతకు క్రీడలతో ఎంతో తోడ్పాటును అందిస్తాయని, ప్రతి ఒక్కరూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగస్వాములై ఉత్తమంగా రాణించే అత్యున్నత శిఖరాలకు చేరాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆవగాహన కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో దూరాలోచన చేసి ఆడుదాం ఆంధ్రా లాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంతటి భారీ స్థాయిలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.మనదేశంలో ఇలా గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేలా క్రీడాపోటిలు నిర్వహించడం మన ఆంధ్రప్రదేశ్ లోనే జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రణాళికాబద్ధంగా సచివాలయం వ్యవస్థ ద్వారా అందరూ క్రీడాకారులను ఈ క్రీడాంశాల్లో పాల్గొనేలా చేశారని, విజేతలకు నగదు బహుమతులు సైతం ప్రకటించారని అన్నారు. ఐపీయల్ లాంటి మూడు నెలల క్రీడాంశాల్లోనే లక్షల ఆదాయం వస్తుందన్న విషయాన్ని యువత గుర్తుంచుకోవాలని, క్రీడల ద్వారా అటు పేరుతో పాటు ఇటు ఆర్థికంగా బలవంతులుగా మారవచ్చునని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వారి తల్లిదండ్రులు కూడా సహకారం అందించాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ది చేసేందుకు ఒక రాజధాని నిర్మాణమే సరిపోదని, 8 పోర్టులు, 14 ఫిషింగ్ హార్బర్లు అలాంటవన్ని అభివృద్ది చేస్తే ఆర్థికంగా మన రాష్ట్రం మరింత అభివృద్ది జరుగుతుందని ముఖ్యమంత్రి ఆలోచన చేసి ఆ దిశగా పనిచేస్తున్నారన్నారు. సోమవారం

నిర్వహించుకోనున్న క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని ఎమ్మెల్యే మేకపాటి అన్నారు. ఆత్మకూరు ఆర్డీఓ కురబ మధులత మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ స్థాయిలో క్రీడాకారులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పూర్తి సహాయ సహకారాలు అందించారని, నియోజకవర్గ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సహకారం అందిస్తారని,ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం క్రికెట్, వాలీబాల్ ఆటలను ఆడిన ఎమ్మెల్యే మేకపాటి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు, ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, జెసీయస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, కంటాబత్తిన రఘునాధరెడ్డి, కమిషనర్ బల్లి నాగేశ్వ రరావు, బట్టేపాడు సొసైటి చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, రేవూరు వేణుగోపాల్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సంక్షేమంతో కూడిన గ్రామీణాభివృద్ధి : మంత్రికాకాణి

12

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సంక్షేమంతో కూడిన అభివృద్ధిని గ్రామాలకు అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రికాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తోటపల్లి గూడూరు మండలంలోని వరిగొండ గ్రామంలో 3 కోట్ల 15 లక్షల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కాకాణి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిగొండ గ్రామానికి ఇప్పటివరకు 27 కోట్ల 72 లక్షలు వ్యయం చేసి సిమెంట్ రోడ్లు ,డ్రైన్లు, బహుళ ప్రయోజన సౌకర్య గోదాములు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల ద్వారా 36 కోట్ల 88 లక్షలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ విధంగా కేవలం వరిగొండ గ్రామానికి సంబంధించి 64 కోట్ల 60 లక్షలు వ్యయం చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదన్నారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా పేద, మధ్యతరగతి వర్గాల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

160 మందికి ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని వెంకటరావు నగర్ స్కూల్ సమీపంలో లో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఈ సందర్భంగా వివిధ రుక్మతులతో బాధపడుతున్న 160 మందికి ఉచితంగా వైద్య సేవలు అందజేశారు వీరికి ఈసీజీ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకుల చారి టబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ను అభినందించారు. ఎంతో వేయ ప్రయాసలకు ఓర్చి కార్పొరేట్ స్థాయి వైద్యం తమ గ్రామాల్లో ఉచితంగా అందించడం కాకర్ల సురేష్ సేవా గుణానికి నిదర్శనమని మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో కాకల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, కాకర్ల అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహీధర్ రెడ్డిని కలిసిన అనిల్ కుమార్ యాదవ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అధికార పార్టీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఆదివారం కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్‌ను వైసిపి నేతలు మహీధర్ రెడ్డి సమక్షంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా వైసిపి విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలే వైసిపి విజయానికి పునాదులు వేస్తాయనిఅభిప్రాయపడ్డారు. నెల్లూరు జిల్లాలో 2024 ఎన్నికల్లో వైసిపి అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న పథకాలే విజయానికి బాటలు వేస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, వైసీపీ నేతలు ఎరమాల నాగభూషణం, నగళ్ళ నారయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటాలు పంపిణి- మహేష్ మాదిగ

విశాలాంధ్ర-బిట్రగుంట: సికింద్రాబాద్ లోనిర్వహించిన విశ్వరూప మహాసభకు బోగోలు మండలంనుంచితరలివెళ్ళి ఉద్యమంలో భాగస్వాములు అయిన ఎంఆర్పిఎస్ నాయకులకు, కార్యకర్తలకు ఆదివారం బోగోలు మండలం అక్కరాజువారి కండ్రిక లోని తెలుగు బాపిస్టుచర్చిప్రాగణంలో బోగోలు మండలం దళిత సంఘాలమండల కమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలు అందజేశారు. ఈసందర్భంగా ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి ఐమూరి మహేష్ మాదిగ మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందాక్రిష్ణ మాదిగ పిలుపు మేరకు విశ్వరూప మహాసభకువిచ్చేసిసభ విజయవంతం కావడానికి సహ కరించిన ప్రతిఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎం.యస్. పి జిల్లా ప్రచార కార్యకర్త పసుపోగు జయరాజు మాదిగ మట్లాడుతూ ఎన్నడు లేని విధంగా విశ్వరూప మహాసభ కు బోగోలు మండలంలో వాహనం ఏర్పాటు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ఉద్యమం నమస్కారాలు తెలియ జేశారు. కార్యక్రమంలో రాధయ్య, రమణయ్య, అజయ్, రవి, అనిత, రీనా, అనూజా, తదితరులు పాల్గొన్నారు.

జీసస్ దయ అందరిపై ఉండాలి - రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కరుణామయుడు జీసస్ దయ ప్రజలందరిపై ఉండాలని రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంతోషకరమైన ఈ పర్వదినం నాడు ప్రజలందరూ సుఖ సంతోషాలతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రీస్తు జన్మించి దాదాపు 2 వేల సంవత్సరాలు గడిచినా.. ఆయన చూపిన కృప, దయ ఇప్పటికీ నిలిచి ఉన్నాయన్నారు. ప్రజల కోసం జీవితాన్నే త్యాగం చేసిన ఏసు జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. తన బోధనల ద్వారా ప్రపంచానికే మార్గనిర్దేశం చేశారన్నారు. అభాగ్యులపై క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, శాంతి ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా క్రిస్టియన్ సోదరసోదరీమణులకు ఆయన క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మురగళ్ళ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర-ఆత్మకూరు : భావి తరాల భవిష్యత్తు కోసం ప్రధాని నరేంద్రమోడి కృషి చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ మళ్లీ ఆయనను ఆశీర్వదించాలని బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి అన్నారు. ఆదివారం మురగళ్ల గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ బిజెపి నాయకుడు వెంకటరమణ తదితర బిజెపి నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు గ్రామ ప్రజలు బిజెపి ఆత్మకూరు రూరల్ మండల అధ్యక్షుడు వాసుపల్లి సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు రామసుబ్బయ్య, వెంకటరమణ, సుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీలు గాలికి.... ప్రజల సొమ్ము జేబులోకి...

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : 2024 జరిగే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి ఓటు వేస్తే సమస్యలన్నీ తీరిపోయినట్టేనని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలి కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలోని 22వ వార్డులో సుల్తాన్ మోహిద్దీన్ నగర్ లో ఆదివారం ఉదయం నిర్వహించారు. మొదటగా 22వ వార్డు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు భాస్కరుని సుధాకర్, నాయకులు షేక్ రఫీ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి సింగిల్ డిజిట్ సీట్లే: మాజీ మంత్రి సోమిరెడ్డి

24

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలే కాదు. చివరకు పీకేలాంటి వారు కూడా వైసీపీ నుంచి చాపచుట్టేస్తున్నారు అని మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులుసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం తోటపల్లిగూడూరు మండలం తోటపల్లి పంచాయితీ దక్కిలివారిపాలెం,కామక్షినగర్,గ్రామాలలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మీడియాతోమాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూబాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందితెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారు విశాఖలో లక్షలాది మంది ప్రజానీకంతో సాగిన యువగళం -నవశకం సభ రాష్ట్ర రాజకీయాలకు కీలక మలుపుగా మారిందిలోకేష్ బాబులో నాయకత్వ లక్షణాలు పెరిగాయనేందుకు నవశకం సభలో ఆయన చేసిన అద్భుత ప్రసంగమే నిదర్శనంనిన్నటి వరకు వైసీపీ నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులే చాపచుట్టేస్తున్నారనుకున్నాం. ఇప్పుడు పీకేలాంటి వారు కూడా జగన్మోహన్ రెడ్డిని వదిలేసే పరిస్థితి వచ్చిందినాలుగున్నరేళ్లుగా నియంతృత్వ పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి రాబోయే రోజుల్లో అనుభవించక తప్పదు జన్మనిచ్చిన తల్లి నుంచి సామాన్య మానవుడి వరకు రాష్ట్రంలో ఎవరినీ ప్రశాంతంగా బతకనీయడం లేదు డబ్బుపై ఉన్న యావతో నాసిరకమైన మద్యం విక్రయిస్తూ కొన్ని లక్షల మంది అనారోగ్యానికి, చావులకు జగన్మోహన్ రెడ్డి కారకుడయ్యాడు టీడీపీకి గత ఎన్నికల్లో 23 సీట్లయినా వచ్చాయి. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఆ 23 కూడా దక్కే పరిస్థితి లేదు. సింగిల్ డిజిట్ కు పడిపోవడం ఖాయం. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోడూరు శ్రీనివాసులు రెడ్డి, చెంచలబాబు యాదవ్,గ్రామ నాయకులు రామ్మోహన్ నాయుడు, కొనతం రఘు బాబు,పర్వత చిన్నయ్య, మీడురు రవి, బందెల రాజేష్,ఈదురు శివాయ,తోటపల్లి సుబ్బయ్య, పూనమల్లి రామారావు, ఇంగిలాల ప్రసాద్, ఇంగిలాల రామమూర్తి, ఇంగిలాల శివయ్య,చైతన్య, నిర్మలమ్మ, జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు,కోసురు నారాయణ,మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌కే సాధ్యం : జిల్లా అధ్యక్షులు చివరి దేవకుమార్ రెడ్డి

19

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్.మస్తాన్ వలి ముఖ్య అతిధిగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి అధ్వర్యంలో స్థానిక ఇందిరాభవన్లో మండల స్థాయి సమన్వయనియోజకవర్గ కమితి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగాపాలుగొన్నమస్తాన్ వలీ మాట్లాడుతూ.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలైన బిజెపి,వైకాపాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన నష్టాన్ని,ప్రజలపై మోపిన అప్పులను అలాగే పోలవరం ప్రాజెక్టును విశాఖ వుక్కు కర్మాగారాన్ని ఏ రకంగా నిర్వీర్యం చేస్తున్నాయో వివరించారు. నాడు టి.డి.పి ప్రభుత్వం నేడు వై.సీ.పీ ప్రభుత్వాలు రెండు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదాను తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేసే మొట్ట మొదటి సంతకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూధాను తీసుకురావడం కోసమే అని హామీ ఇచ్చారు..అనంతరం సమన్వయ కమిటి సభ్యులకు నాయకుడు కార్యకర్త అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ప్రాణాలికా బద్దంగా పనిచెయ్యాలని రానున్న యెన్నికల నుద్దేసి దిశ నిర్దేశం చేసారు. విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి విలేకరుల ప్రశ్నలకి బదిలిస్తూ . తాజాగా కర్ణాటక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ

సాధించిన ఘనవిజయం ఏర్పాటు చేయబడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ప్రజలను సంతృప్తిపరిచాయన్నారు. కర్ణాటక తెలంగాణ యెన్నికల ప్రభావం ఏపీలో కూడా ప్రజాల్ని ప్రభావితం చేసి పార్టీ బలోపేతానికి దోహదపదతాయన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రఉపాధ్య క్షులుసి.వి.శేషారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి లేల్లపల్లి.సురేశ్‌బాబు,డీసీసీ ఉపాధ్య క్షుడు తలారి.బాల సుధాకర్,గోపాలరెడ్డి,నగర అధ్యక్షుడు షేక్.ఫయాజ్, అసెంబ్లీ ఇన్చార్జీలు చింతాల.వెంకట్రావు,దుద్దుకూరు. రమేష్ నాయుడు, పరిమళ. వెంకటే శ్వర్లు, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏటూరి. శ్రీనివాసులు రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పర్తి.గణేష్ బాబు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నం.నాగరాజు,యెన్.యస్.యు.ఐ.అధ్యక్షు రాజా,ఐ.యన్.టి.యు.సి.అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు మంజులా పాల్గొన్నారు.